క్లుప్తంగా

వ్యక్తిగత భద్రతపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: కార్మికులు పని స్థలంలో వ్యక్తిగత భద్రతపై దృష్టి పెట్టాలని కిష్టారం ఓసీ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓసీలో కార్మికుల భద్రతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు గనుల చట్టం, బొగ్గుల నిబంధనల ప్రకారం పని చే యాల్సి ఉంటుందన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

కల్లూరు: తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్మిక సంక్షేమ పథకాల సాధనకు ఫిబ్రవరి 1న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సీహెచ్ సురేష్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ధర్నా విజయవంతం చేసేందుకు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రావూరి సీతారాములు, తిరుపతిరావు, కిన్నెర యాకోబు, జి.వెంకటేశ్వర్లు, కాసీం, దాను, సంగెపు యోకోబు, శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధి సాధించాలి

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదువుతూ విద్యాభివృద్ధిని సాధించాలని వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతురావు తెలిపారు. మండల పరిధిలోని లచ్చగూడెం కేజీబీవీ ఇంటర్ విద్యార్థులకు దాతలు అందజేసిన పరీక్ష ప్యాడ్లను మంగళవారం పంపిణీ చేశారు. సర్పంచ్ గురిజాల ఝాన్సీ, ప్రధానోపాధ్యాయుడు పోటు శ్రీనివాసరావు, కేజీబీవీ ఇన్‌చార్జ్ ఎస్ఓ తలారి మంజుల, ఐతఆర్పీలు కృష్ణారావు, దస్లీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు విధించొద్దు

ముదిగొండ: విద్యుత్ కోతలు విధించొద్దని మంగళవారం మండలంలోని రైతులు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పంటలు ఎండిపోకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

మహాసభలను విజయవంతం చేయండి

సత్తుపల్లిరూరల్: ఈ నెల 29న కొత్తగూడెంలో జరిగే సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 7వ మహాసభలను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కె.సారంగపాణి, జి.నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. మంగళవారం సత్తుపల్లి కిష్టారంలో ఓసీలో కార్మికులతో కలిసి మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ నాయకులు ఎం.మల్లికార్జున్‌రావు, ఎస్.నాగేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు.

మైనార్టీ విద్యాసంస్థలను ఆదరించండి

సత్తుపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైనార్టీ విద్యాసంస్థలను ఏర్పాటు చేసిందని ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి ముస్లీం మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.వెంకట్రామయ్య అన్నారు. మంగళవారం పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలకు ధీటుగా బోధన, వసతి సదుపాయాలో పాటు విద్యా సౌకర్యాలను అందిస్తున్నామన్నారు. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీ, జమాతే ఇస్లామీహింద్ అధ్యక్షులు మున్వర్‌ఖాన్, అమీరుద్దీన్, అలీ, హనీఫ్, ఖలీల్, బాజీ పాల్గొన్నారు.

వ్యతిరేక విధానాలను అరికట్టాలి

ముదిగొండ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తీవ్రంగా విమర్శించారు. ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో మంగళవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న ఖమ్మం కలెక్టరేట్‌కు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్‌లతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద మండల కార్యదర్శి కోలేటి ఉపేందర్, బట్టు పురుషోత్తం, రవికుమార్, రాంబాబు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

తల్లాడ: తమ తోటి విద్యార్థిని కుమార్తె గుండె శస్త్ర చికిత్సకు రూ.5.50 లక్షలు అవసరమని తెలిసి పూర్వ విద్యార్థులు మంగళవారం రూ.80 వేలు ఆర్థిక సాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన దారావత్ త్రివేణి కుమార్తె సిరికు చికిత్స నిమిత్తం త్రివేణి తోపాటు తల్లాడ జిల్లా పరిషత్‌లో పదో తరగతి చదువుకున్న 1991–92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.80 వేలు సమకూర్చి అందజేశారు.

ధర బాగు.. దిగుబడి దిగాలు

మిర్చి సాగు చేసిన రైతులకు మిగిలింది నష్టాలే ..

- తెగుళ్ల కారణంగా దిగుబడిపై తీవ్ర ప్రభావం
- పెట్టుబడులు కూడా రాని పరిస్థితి
- అప్పుల ఊబిలోకి మిర్చి రైతులు


తెగుళ్లతో ఎర్రబారి బలహీనంగా ఉన్న మిర్చి తోట


కాపులేకుండా ఉన్న తోట

తల్లాడ: ఎర్ర బంగారం పండితే తమ కష్టాలు తీరతాయని గంపెడాశతో సాగు చేసిన రైతులు ఈ ఏడాది నష్టాలే ఎదురవుతున్నాయి. తెగుళ్ల కారణంగా దిగుబడి బాగా తగ్గిపోయింది. మిర్చికి మార్కెట్‌లో ధర ఆశాజనకంగా ఉన్నా దిగుబడి లేకపోవటంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి కన్పిస్తోంది. మొదటి కోత ప్రారంభమై నెల రోజులవుతుంది. మొదటి కోతలో ఆశించిన దిగుబడి రాక రైతులు నిరాశకు గురవుతున్నారు. తల్లాడ మండలంలో ఈ ఏడాది ఆగస్టులో సాగు చేసిన మిర్చి తోటలు ప్రస్తుతం మొదటి కోత పూర్తి కావొస్తున్నాయి. మండలంలో ఈ సంవత్సరం సుమారు 4 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేసినట్లు అంచనా. అయితే, ప్రారంభ దశలోనే ఎండు తెగులు సోకి మొక్కలు ఎండిపోయాయి. అప్పట్లోనే రెండోసారి కూడా కొందరు మిర్చి మొక్కలను నాటారు. ఇలా ఎకరానికి రూ.లక్ష నుంచి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడులు పెట్టారు. ఇంత పెట్టుబడి పెట్టి కష్ట మోర్చిన మిర్చి రైతులకు పంట దిగుబడి సమయంలో కూడా సంతృప్తి లేదు.

తెగుళ్లతో తగ్గిన దిగుబడి..

ఈ ఏడాది నవంబరు నెల నుంచి వివిధ రకాల తెగుళ్లు ఆశించి మిర్చి పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. ఎర్ర నల్లి, పూత నల్లి ఆశించి ఆకు ముడతతో పాటు పూత, పిందె రాలిపోయింది. ఎన్ని మందులు స్ప్రే చేసినా ఫలితం లేదు. ప్రస్తుతం తామర పురుగు, జెమినీ వైరస్ కూడా వ్యాపించింది. దీని వల్ల దిగుబడి పూర్తిగా పడిపోయింది. వైరస్ కారణంగా ఎకరానికి మొదటి కోతలో 2 నుంచి 3 క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వస్తోంది. రెండో కోతలో కూడా మరో 3 నుంచి నాలుగు క్వింటాళ్ల దిగుబడి వస్తోందని రైతులు తెలిపారు. మండలంలో సాగు చేసిన తోటల్లో 70 శాతం ఇదే పరిస్థితి నెలకొంది. 30 శాతం మాత్రమే పెట్టుబడులు పోను కొద్దో గొప్పో మిగిలే అవకాశం ఉంది.

క్వింటా రూ.19,500 ధర ఉన్నా....

క్వింటా మిర్చి ధర రూ.19,500 పలుకుతుంది. ధర బాగానే ఉన్నప్పటికీ దిగుబడి మాత్రం పడిపోయింది. తెగుళ్ల కారణంగా ఎకరానికి క్వింటా నుంచి మూడు క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వస్తోంది. దీంతో కనీసం పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొంది. ఎకరానికి పది క్వింటాళ్ల దిగుబడి అయితే రైతులకు పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఉంది. దీంతో ఈ ఏడాది మిర్చి రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయే స్థితి నెలకొంది.

మూడు క్వింటాళ్లే వచ్చింది..



మొదట కోతలో ఎకరానికి మూడు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. మొత్తం మూడు ఎకరాల్లో మిర్చి సాగు చేశా. మూడెకరాల్లో 9 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. ఎకరానికి రూ.1.5లక్షల వరకు పెట్టుబడి అయింది. తెగుళ్ల కారణంగా కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి కానరావడం లేదు.

– గొడుగునూరి అభిరాంరెడ్డి, నారాయణపురం

ప్రభుత్వం ఆదుకోవాలి



ఈ ఏడాది తెగుళ్లు ఆశించి పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. మూడెకరాల్లో చేసిన తోటంతా తెగుళ్లు ఆశించింది. దీంతో ఎకరానికి మూడు క్వింటాళ్లు లోపే మొదటి కోతలో వచ్చింది. రెండో కోతలో కూడా దిగుబడి అంతంతే ఉంటుంది. నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

– రెడ్డెం వీరనరసింహారెడ్డి, నారాయణపురం

వ్యవసాయరంగానికి పెద్దపీట


చెక్కులు అందజేస్తున్న జెడ్పీచైర్మన్ కమల్‌రాజ్

బోనకల్: మండల కేంద్రంలో రూ.5 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, రైతుబీమా చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబీమా, రైతుబంధులను అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్ష కార్యదర్శులు చేబ్రోలు మల్లిఖార్జున్, మోదుగుల నాగేశ్వరరావు, నాయకులు బందం శ్రీను, బానోతు కొండ, సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, సుధాకర్‌రావు, వేమూరి ప్రసాద్, చావా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'రాజీయే రాజమార్గం..'


మాట్లాడుతున్న అరుణకుమారి

సత్తుపల్లిటౌన్: లోక్ అదాలత్‌లో రాజీపడి కేసులను పరిష్కరించుకుంటే విలువైన సమయంతో పాటు ఖర్చు ఆదా అవుతుందని, రాజీయే రాజమార్గమని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి అన్నారు. మంగళవారం స్థానిక సబ్‌కోర్టులో జరిగిన జాతీయ లోక్‌అదాలత్ సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి శ్రావణ స్వాతి, బార్ అధ్యక్షుడుఎంవి.రాజేంద్రప్రసాద్, ఏపీపీ ఎస్.వెంకటేష్, అడిషనల్ పీపీ అబ్దుల్‌భాషా, ఏపీపీ ప్రదీప్‌కుమార్, న్యాయవాదులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

కళాశాలలో అధికారుల తనిఖీ

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల గిరిజన మహిళల డిగ్రీ కళాశాలలో మంగళవారం పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ గురుకులాల్లో ఆహార పదార్థాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్ఓ రాజేందర్, డీఎం మార్క్‌ఫెడ్ సోములు కళాశాలలో బియ్యం నిల్వలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎం నరసింహారావు, డీటీ సీఎస్ నిసార్ మహ్మద్, సీఎస్ ఆర్ఐ మధు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిరూరల్: విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. నియోజకవర్గ అధ్యక్షుడు దుస్సా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిన్నవల్లి రంగారావు, వీరివాడ నాగభూషణం, వెంకటేశ్వరరావు, గోవర్ధన్, లక్ష్మణ్, బాలు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

చింతకాని: పండిట్, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండిట్ రాష్ట్ర జేఏసీ మేరకు మండల పరిధిలోని రామకృష్ణాపురం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, కృష్ణారావు, కిరణ్మయి, తోట కర్ణ గోపాల్, నాగేందర్, వీరభద్రం పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

కారేపల్లి: మండలపరిధిలోని పేరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో 'పరీక్షాపే' పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ధనసరి శ్రీను మాట్లాడగా జిల్లా కార్యవర్గ సభ్యులు పొదెం రామ్మూర్తి, యువమోర్చా ప్రధాన కార్యదర్శి తురక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'హాత్‌సే హాత్ జోడో'ను విజయవంతం చేయాలి

ఎర్రుపాలెం: ఈనెల 26న మండలంలోని మామునూరు గ్రామంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో చేపట్టనున్న హాత్‌సే హాత్ జోడో అభియాస్ యాత్రను జయప్రదం చేయాలని పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల నాయకులు బండారు నర్సింహారావు, కడియం శ్రీనివాసరావు, కోట కృష్ణయ్య, షేక్ జాన్‌బాషా, వేమిరెడ్డి అరవింద్‌రెడ్డి, సగ్గుర్తి వెంకటకృష్ణ, యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి, రంగారావు, పిల్లి బోస్, దేవరకొండ శ్రీను, వెంకటరెడ్డి, బాబురావు, వెంకట్రావు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమానికి సంఘం కృషి

కొణిజర్ల: విశ్వబ్రాహ్మణులు ఐదు కులాల వారు పంతాలు పట్టింపులకు పోకుండా ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హనుమాండ్ల చారి అన్నారు. మంగళవారం కొణిజర్ల శ్రీరామ కల్యాణ మండపంలో ఆ సంఘం మండల సర్వసభ్య సమావేశం సంఘం మండలాధ్యక్షుడు నెమలికొండ లక్ష్మణాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత సహాయంతో విశ్వకర్మల సంక్షేమానికి సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూరంపల్లి రామారావు, విద్యాసాగర్, కట్టుకోజు నాగేంద్రాచారి, దేశోజు ఉపేంద్రాచారి, దేవరకొండ రమాదేవి, శ్రీధర్, ఆర్ సత్య నారాయణ, నాగేశ్వరరావు, శంకర్, దామోదరాచారి, శ్రీనివాసచారి, విష్ణువర్ధనాచారి, సైదాచారి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటి వెలుగు'


కంటి పరీక్షలను పరిశీలిస్తున్న రాంబాబు

ఎర్రుపాలెం: మండలంలోని రామన్నపాలెం, బనిగండ్లపాడు గ్రామాల్లో మంగళవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో 305 మందికి కంటి వెలుగు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు సురేష్, వీరబాబు,సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందిపై డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఆగ్రహం

ముదిగొండ: ముదిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో గదులు ఇరుకుగా ఉండడంతో పాటు, సిబ్బంది అందరూ అక్కడే ఉన్నారని, గందరగోళంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ దుర్గా మల్లేశ్వరీ, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని బిల్లుపాడు, పినపాక గ్రామాల్లో ఎంపీడీఓ రవీందర్‌రెడ్డి కళ్లద్దాలు అందజేశారు. మండల వైద్యాధికారి రత్నమనోహర్, కంటి వైద్యులు రితూజ, శ్రీనివాస్, బాస్కర్, పుల్లయ్య, రాజేశ్వరీ, ఎఎన్ఎంలు శారద, అరుణిమ, శ్రావణ సంధ్య, సజాత, సుధీర్, సంధ్యారాణి పాల్గొన్నారు.

స్థల పరిశీలన

ముదిగొండ: మండలంలోని వెంకటాపురంలో వెంచర్ కోసం ఓ ల్యాండ్ కన్వర్షన్‌కి దరఖాస్తు చేసుకోగా, మంగళవారం ఆర్డీఓ రవీంద్రనాథ్ ఆ స్థలాన్ని పరిశీలించారు. దరఖాస్తు చేసుకున్న స్థలంలో సర్వే నంబర్‌తో పాటు, ఎనిమిది ఎకరాలు భూమిని రికార్డుల్లో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వహిదాసుల్తానా, సర్వేయర్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి నాయిని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హక్కులు సాధించిన ఘనత టీబీజీకేఎస్‌దే

సత్తుపల్లిరూరల్: కార్మిక హక్కులను సాధించిన ఘనత టీబీజీకేఎస్‌దేనని సంఘం అధ్యక్షుడు వెంకట్రావ్ అన్నారు. మంగళవారం జేవీఆర్ ఓసీలో ఫిట్ సెక్రటరీ జేఎస్ఎస్ మూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మారుపేర్ల మీద ఉద్యోగాలు చేస్తున్నా వారికి అతిత్వరలో యాజమాన్యాన్ని ఒప్పించి అత్యధిక ఉత్పత్తి చేస్తున్న జేవీఆర్ ఓసీ ఉద్యోగులకు ప్లేడేలు పెంచి ఇచ్చే విధంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్, నాయకులు కాపు కృష్ణ, వీరభద్రం, సంద్రి శ్రీనివాస్, రాజేశ్వరరావు, వివిధ కమిటీ సభ్యులు చెన్నకేశవరావు, మాధవరెడ్డి, గణపనేని శ్రీనివాసరావు, మురళీ, ఉపేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ 'కీ'లపై ఆగ్రహం

కొణిజర్ల: పంచాయతీలకు ఇవ్వాల్సిన డిజిటల్ 'కీ'లు అధికారుల వద్ద ఎందుకు ఉంచుకుంటున్నారనికొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు నేతృత్వంలో పలువురు సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోసు మధు అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను చర్చించారు. ఎంపీడీఓ ఆర్.రమాదేవి, ఎంపీఓ పి.ప్రభాకర్‌రెడ్డి, ఏఓ బాలాజీ, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలోనే అంగన్‌వాడీ కేంద్రాలు..

సత్తుపల్లి: అవకాశమున్న పాఠశాలల ఆవరణలో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ సూచన మేరకు పట్టణంలోని వెంకటేశ్వర టాకీస్ రోడ్డు, పాలవాడ అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు మండల విద్య నోడల్ అధికారి ఎస్.రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఏ.కొండమ్మ, సూపర్‌వైజర్ రమాదేవి, ప్రధానోపాధ్యాయులు చిత్తలూరి ప్రసాద్, అంగ్‌వాడీ టీచర్లు కృష్ణకుమారి, పద్మ పాల్గొన్నారు.

హక్కులు సాధించుకోవాలి

కల్లూరు: సమాజంలో క్రైస్తవులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ ఎం డేవిడ్ సుదర్శన్ అన్నారు. కల్లూరులో మంగళవారం టీసీసీ జిల్లా కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా వ్యాప్తంగా టీసీసీ అనుసరించే విధానాల గురించి వివరించారు. కౌన్సిల్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీసీసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రమేష్‌బాబు, కన్వీనర్ నిరీక్షణరావు, ఉపాధ్యక్షుడు ఆనందరావు, సంయుక్త కార్యదర్శి యేసుపాదం, జార్జి ముల్లర్, జిల్లా అధ్యక్షులు మధు, వివిధ మండలాల నుంచి టీసీసీ ప్రతినిధులు, పాస్టర్లు పాల్గొన్నారు.

సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి

బోనకల్: ఏజెన్సీ ప్రాంతాలలో గీత వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గీత పనివారాలకు గీత పారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని గీత పనివారల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూసరి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గీత పనివార్ల సంఘం కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తోట రామాంజనేయులు, కోడూరు వెంకటేశ్వర్లు, దారగాని నాగేశ్వరరావు, బందం నాగేశ్వరరావు, బందం శ్రీను పాల్గొన్నారు.

రైతులకు సన్మానం

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలో మంగళవారం ఎస్ఎస్ఆర్ గార్డెన్‌లో సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసిన రైతులను రైతు సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. రైతులు శీలం వెంకటేశ్వర్‌రెడ్డి, యరమల రవీంద్రారెడ్డి, ఐలూరి లక్ష్మారెడ్డిలను సన్మానించారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వర్‌రావు, తాతా భాస్కర్‌రావులు శాలువాలతో సన్మానించారు. శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, రామలింగేశ్వర్‌రావు, కట్టా దర్గయ్య, ఐలూరి కోటారెడ్డి, ఐలూరి వెంకటశేషిరెడ్డి, రామిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటచలపతిరెడ్డి, యరమల శ్రీనివాసరెడ్డి, దూళ్ల జనార్దన్ పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

కారేపల్లి: గిరిజనతండాలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీకి రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి . భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మంగళవారం విశ్వనాథపల్లి, భాగ్యనగర్ తండా, సూర్యతండా, భీక్యాతండాలలో నాయకులు సర్పంచ్‌లు భానోత్ భన్సీలాల్, హాశావత్ ఇందిరాజ్యోతిలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తండాల్లో సమస్యలు ఉన్నాయని గిరిజనులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.

ఆర్టీసీ కళాజాత

కల్లూరు: ఆర్టీసీ వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పయనిస్తున్న ఆర్టీసీ కళాజాత బృందం కల్లూరులో మంగళవారం మధిర డిపో మేనేజర్ దేవదానం ఆధ్వర్యంలో జరిగిన కళాజాత ప్రయాణికులను ఆకట్టుకుంది. ఉచిత బస్‌పాసులు ఇతర సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధిర ఏడీసీ జీఆర్ రెడ్డి, కిన్నెర ఆనందరావుతో పాటు కళాబృందం టీమ్ లీడర్ సాంబయ్య, కళాకారులు శంకర్, రాజు, రమేష్, వెంకటస్వామి, ఎస్‌డీ ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

బాలికా సాధికారతతోనే సమసమాజ నిర్మాణం

- ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం


కారేపల్లి: కస్తూర్బాలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కొణిజర్ల: బాలికా సాధికారతతోనే భారత దేశంలో సమ సమాజ నిర్మాణం సాధ్యమని స్కోప్ ఆర్డీ చైల్డ్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బాలికలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. చిన్నగోపతిలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారటీస్ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం నిర్వహించారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సౌజన్య, ఏహెచ్‌టీయూ నరసింహారావు, పారా లీగల్ వాలంటీర్ కోయిన్ని శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు రూరల్: కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మహిళా అధికారిణి ఏసీడీపీఓ రత్న, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, హెచ్ఎం మాధవరావు, శాంతి కుమారి, సుమిత్ర పాల్గొన్నారు.

కారేపల్లి: కారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఓ ఝాన్సీసౌజన్య ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాలలో ఆత్మరక్షణ విద్య (కరాటే)లో భాగంగా కరాటే మాస్టర్ క్లింట్‌రోచ్‌తో కరాటే తరగతులను ప్రారంభించారు. ఎం.శ్రీదేవి, ఆర్ నాగలక్ష్మి పాల్గొన్నారు. మండల పరిధిలోని సూర్యతండా ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడలను నిర్వహించారు. విజేతలకు సీఆర్‌పీఎఫ్ జవాన్ సురేష్ బహుమతులను అందజేశారు. హెచ్ఎం బాణోతు మంగీలాల్, ఉపాధ్యాయులు సంతు, మంజుల, రాంబాయి పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దేవరకొండ శిరీష, సూపరింటెండెంట్ కె.సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముదిగొండ: మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం కేజీబీవీ పాఠశాల ప్రత్యేకాధికారిణి ఇందిర మాట్లాడగా ఎంపీటీసీ మాధవి, సఫియాబేగం, రజని, యాస్మిన్, సుజాత, సంషద్‌బేగం, సుమలత, నిర్మల, జ్యోతి, రాధ, సీత, రోజ పాల్గొన్నారు.

పెనుబల్లి : జాతీయ స్థాయి బాలికల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యార్థినులకు కరాటే శిక్షణ ప్రారంభించారు. కరాటే మాస్టర్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు బండి నరసింహారావు, కె.ఎస్.ఎస్ రాజు పాల్గొన్నారు.

ఏన్కూరు: స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో బాలికలు ఆటపాటలో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైలా, ప్రత్యేకాధికారి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.


కల్లూరు రూరల్: అవగాహన కల్పిస్తున్న దృశ్యం


కొణిజర్ల: మాట్లాడుతున్న శ్రీనివాస్


ఎర్రుపాలెం: మాట్లాడుతున్న ఎంపీపీ శిరీష


పెనుబల్లి : శిక్షణలో విద్యార్థినులు


ఏన్కూరు: బాలికల ప్రదర్శన